నాలాలను మింగేస్తున్న రియల్టర్స్..!

నిర్లక్ష్య ధోరణిలో ఇరిగేషన్, హెచ్ఎండీఏ అధికారులు

ఇష్టానుసారంగా లే అవుట్లకు పర్మిషన్లు

- చెరువు, కుంటలు మాయం
- కనుమరుగవుతున్న వరద కాల్వలు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రియల్ మాఫీయా చెరువు, కుంటలను మింగేస్తోంది. వరద కాల్వలను నామరూపాలు లేకుండా చేస్తోంది. చెరువు, కుంటలు, నాలాల జాగాలు కాపాడాల్సిన ప్రభుత్వం, అధికారులు.. కాసులకు కక్కుర్తిపడి ఇష్టానుసారంగా పర్మిషన్లు ఇచ్చేస్తుండటంతో మాఫియా ఆడిందే ఆటగా సాగుతన్నది. ఇదే అదనుగా రియల్టర్లు చెరువు, కుంటల స్థలాల్లో వెంచర్లు వేస్తున్నారు. నాలాల కబ్జాలపై స్థానిక ప్రజలు అధికారులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాల చెప్తూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు. దాంతో రంగారెడ్డి జిల్లాలోని చెరువు, కుంటల భూములు మాయమవుతున్నాయి.

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం సాయబ్‌నగర్‌లో ఓ డెవలపర్స్ సంస్థ ఇంజాపూర్ చెరువు నుంచి వచ్చే వరద కాల్వను మూసింది. ఈ స్థలంలో ఏకంగా సుమారు 7 ఎకరాల్లో వెంచర్ వేసి భవన నిర్మాణాలు చేపట్టింది. ఇందులో సుమారు రెండు ఎకరాలు వరద కాల్వ ఉంటుంది. ఇక్కడ భూమి విలువ ఎకరం సుమారు రూ.10 కోట్లు ఉంటుంది. మట్టూ ఫెన్సింగ్ వేసి ఈ వెంచర్‌లో నుంచి వరద కాల్వ వెళ్తుందన్న విషయాన్ని గుర్తించకుండా కాల్వ నామరూపాలు లేకుండా చేశారు. ఇదే మాదిరిగా మంచాల మండలం ఆగపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సాగర్ హైవేలో ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఏకంగా 10 నుంచి 15 ఎకరాల వరద కాలువను కమ్మేసి యథేచ్ఛగా తమ వెంచర్‌లో కలిపేసుకుంది. ఈ భూములు సాగర్ హైవేకు పక్కనే ఉండటంతో ఇక్కడ ఎకరం ధర సుమారు రూ. 2 కోట్ల నుంచి 3 కోట్ల వరకు పలుకుతోంది. ఈ లెక్కన ఆ సంస్థ ప్రభుత్వానికి సంబంధించి రూ.50 కోట్ల విలువ

గల భూములను కబ్జా పెట్టింది. ప్రస్తుతం ఈ వరద కాలువను పూడ్చి పాట్లు చేయడంతో వరద నీరు దిగువ ప్రాంతంలో ఉన్న చెరువు,

కుంటలకు వెళ్లకుండా అక్కడే నిలిచి ఇంకిపోతున్న పరిస్థితి నెలకొంది. బాలాపూర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో భవన నిర్మాణాలకు అధికారులు పర్మిషన్లు ఇవ్వడంతో ఇటీవల కురిసిన వర్షాలకు నిర్మాణాల ప్రాంతంలోని వరద నీరు పచ్చి చేరింది. ఇలా చెరువు, కుంటలు జాగాలను అక్రమించి అక్రమ పర్మిషన్లతో భవనాల నిర్మాణాలు చేపట్టి రియల్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు.

చెరువు, కుంటలు కాపాడి, నాలాల పరిధిలో రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్ (రేరా) చట్టాన్ని తుంగలో తొక్కి నాలాలు పూడ్చిన ప్రాంతంలో అధికారులు, ప్రభుత్వం పర్మిషన్లు ఇవ్వడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంజాపూర్ చెరువు నుంచి వచ్చే వరద కాల్వను పూడ్చి వెంచర్ వేసిన స్పెక్ట్రా ఇన్‌ఫ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వడమే ఇందుకు నిదర్శనం. ఇలాంటి ప్రాంతాల్లో నిర్మాణాలకు అధికారులు పర్మిషన్లు ఇవ్వడంతో ఈ ప్రాంతంలో నిర్మించిన భవనాలు కొనుగోలు చేసిన అమాయక ప్రజలు నట్టేటా మునుగుతున్నారు. చినుకు పడిందంటే ఈ ప్రాంతం మొత్తం వరదమయం అవుతుందని, ఇలాంటి ప్రాంతాల్లో నిర్మాణాలకు అధికారులు ఎట్లా అనుమతులు ఇస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఇక్కడ నిర్మాణాలు జరగకుండా ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

వరద కాల్వలు కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటాం. హయత్‌నగర్ మండలం సాయిబ్‌నగర్‌లోని స్పెక్ట్రా ఇన్‌ఫ్రా చేపడుతున్న నిర్మాణాలతో వరద కాల్వలు పూడ్చే ప్రమాదం ఉందంటే పర్మిషన్లు రద్దు చేస్తాం. వరద కాలువను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- నాగరాజు, ఇరిగేషన్ అధికారి

ఈడీని సమర్థిస్తూ ఇచ్చిన తీర్పుపై పున : సమీక్షకు సుప్రీం అంగీకారం

న్యూఢిల్లీ : మనీలాండరింగ్ చట్టం (పీఎంఎల్ఎ) కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారాలను సమర్థిస్తూ ఇచ్చిన తీర్పును పున:సమీక్ష చేయడానికి సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. పీఎంఎల్ఎ చట్టం కింద అరెస్టులు, మనీలాండరింగ్‌తో ప్రమేయం ఉన్న ఆస్తుల అటాచ్‌మెంట్, సోదాలు, జప్తునకు సంబంధించిన ఈడీ అధికారాలను సమర్థిస్తూ ఈ ఏడాది జులై 27న సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ అనగా ఎల్‌బిసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి వద్ద నుంచి (శ్రీ రమేష్ బాబు గారు, తండ్రి: బాలకృష్ణ గారు) గృహ నిర్మాణానికి సంబంధించి రుణాన్ని పొందారు. దీనికి సంబంధించి లోన్ అకౌంట్ నెంబర్ 17064103112, ప్లాట్ నెం.34లో ఇంటి నిర్మాణం కోసం రుణం పొందారు, దీనికి సంబంధించిన సర్వే నెం.650/ఇ, 650/ఇఇ, ఎవి కాలనీ, తుర్కయాంజిల్ గ్రామం, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, దీని యొక్క విస్తీర్ణం 218చ.గ. శ్రీ రమేష్ బాబు గారు ఎస్ఆర్ఓ హయాత్ నగర్(1502)వద్ద రిజిస్టర్ చేయబడిన అతని యొక్క ఆస్తికి సంబంధించిన విక్రయ దస్తావేజు నెంబర్ 5904/2005, నా యొక్క క్లయింట్ వద్ద బకాయిల చెల్లింపునకు సంబంధించి సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో తనఖా పెట్టి రుణాన్ని పొందారు. సదరు ఆస్తికి సంబంధించి రుణం మంజూరు చేసిన సెక్యూరిటీ తిరిగి చెల్లింపునకు సంబంధించి సదరు డాక్యుమెంట్‌లను ఎంతో జాగ్రత్తగా ఉంచినప్పటికీ ఇది ఎక్కడో పెట్టబడింది మరియు దీని కోసం ఎంతగా వెతికినా లభ్యం కాలేదు, ప్రయత్నం వృథా అయింది. ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా యొక్క దరఖాస్తుదారుడు అనగా శ్రీ రమేష్ బాబు గారు తప్ప ఇతర ఏ వ్యక్తికీ సంబంధిత ఆస్తిపై ఎలాంటి హక్కు లేదా ఆసక్తి లేదని తెలియజేయునైది మరియు పైన పేర్కొన్న డాక్యుమెంట్ శ్రీ రమేష్ బాబు గారికి తప్ప మరేఇతర వ్యక్తికి ఎలాంటి హక్కును రూఢీ చేయదని ఇందుమూలంగా తెలియజేయునైది.

శ్రీ జి.భాను మూర్తి (అడ్వకేట్)
ఇంటి నెం.12-2-826/ఐ/3, గ్రౌండ్ ఫ్లోర్, బిసేకానంద కాలనీ, మెహిదీపట్నం, హైదరాబాద్-500 028.

ప్రదేశం: హైదరాబాద్
తేదీ:22-08-2022

PUBLIC NOTICE

This is to inform the public at large that my clients Mr.GBSS Chowdari, and Mrs. G.Kumidini Sridevi are the partners of the firm M/s DREAM HOMES, Regd No. 35 of 2008 at Sangareddy RO having its registered office at 9-125, SN Colony, Ramachandrapuram, Hyderabad-32. In view of disputes and differences that have arisen between my clients and another Partner Mr.M Venkateshwarlu of the said firm, any person/persons dealing with the firm in any manner will do so at his risk and consequences. My clients will not be responsible for any such dealings with the firm solely executed by Mr.M.Venkateshwarlu. This public notice has been issued to protect the investments made by clients and to safeguard their rights in the firm.

Sd/- RAMAKRISHNA VARAALA
S. RAJASEKHAR REDDY, ADVOCATES
H.No.14-68, Second Floor, Swaroop Nagar, Uppal, Hyderabad-500039. Cell:9515154770.
Email.vrklegalforum@gmail.com

Anjani Portland Cement Limited
Corporate Identity Number (CIN): L26942TG1983PLC157712
Regd. Office: #6-3-553, Unit No. E3 & E4, 4th Floor, Quena Square Off: Taj Deccan Road, Erramanzil, Hyderabad, Telangana – 500 082 Tel No.: +91 40 2335 3096/3106
Website: www.anjanicement.com Email Id: secretarial@anjanicement.com

సభ్యులకు ప్రకటన

1) ఇందుమూలంగా అంజనీ పోర్ట్‌ల్యాండ్ సిమెంట్ లిమిటెడ్ ("ద కంపెనీ") యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా 38వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం") శుక్రవారం, సెప్టెంబర్,16,2022, ఉదయం గం.10-00 (ఐఎస్‌టి) వీడియో కాన్ఫెరెన్స్ ("విసి")/ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా వాణిజ్య నిర్వహణలో భాగంగా నోటీసు తేది 9, ఆగస్టు, 2022లో తెలియచేసిన విధంగా నిర్వహించబడును.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("ఎంసిఎ")జారీ చేసిన మార్గదర్శకాలు మరియు జనరల్ సర్కులర్ నెం. 14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్కులర్ నెం. 17/2020, తేది:13 ఏప్రిల్, 2020,జనరల్ సర్కులర్ నెం.20/2020, తేది:5, మే, 2020, 02/2021, తేది:13,జనవరి,2021, 19/2021, తేది: 8, డిసెంబర్,2021, 21/2021, తేది:14 డిసెంబర్, 2021 మరియు 02/2022, తేది:5,మే, 2022 (పీటన్నింటిని కలుపుకొని ఎంసిఎ సర్కులర్స్‌గా పిలవాలి) దీని ద్వారా ఏజిఎం సమావేశాన్ని విసి/ఓఎవిఎం ద్వారా నిర్వహించేందుకు, సభ్యుల యొక్క భౌతిక హాజరు లేకుండా మరియు ఉమ్మడి వేదిక లేకుండా ఏజిఎం నిర్వహించేందుకు అనుమతించబడింది. ఎంసిఎ సర్కులర్స్‌కు సమ్మతిగా, కంపెనీల చట్టం, 2013లోని ఇతర నిబంధనల ("ద యాక్ట్") ప్రకారం మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 క్రారం కంపెనీ యొక్క సభ్యుల యొక్క 38వ ఏజిఎం విసి/ఓఎవిఎం ద్వారా నిర్వహించబడును.

2) 38వ ఏజిఎం యొక్క నోటీసుతో పాటుగా 2021-22 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను కంపెనీ యొక్క సభ్యులకు ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా కంపెనీ వద్ద రిజిస్టరయిన ఉన్న/డిపాజిటర్స్ వద్ద ఉన్న ఇ-మెయిల్స్‌కు పంపడం జరిగింది.ఎంసిఎ సర్కులర్స్‌కు సమ్మతిగా మరియు సెబి సర్కులర్ నెంబర్ SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 తేది:12, మే2020, SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11, తేది:5, జనవరి,2021 మరియు SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62, తేది: 13, మే,2022 సమ్మతిగా పంపడం జరిగింది. కంపెనీ యొక్క 38వ ఏజిఎం ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదికకు సంబంధించిన వివరాలను కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.anjanicement.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.comలో మరియు www.nseindia.comవద్ద మరియు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయినటువంటి కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కెఫిన్ టెక్")యొక్క వెబ్‌సైట్ http://evoting.www.kfintech.com వద్ద అందుబాటులో ఉంటుంది.సభ్యులంతా విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనవచ్చును. ఏజిఎంలో పాల్గొనేందుకు అనుసరించాల్సిన సూచనలను నోటీసులో స్పష్టంగా పేర్కొనబడినవి. విసి/ఓఎవిఎం ద్వారా సమావేశానికి హాజరయ్యే సభ్యులంతా పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 103 ప్రకారం కోరమ్ లెక్కింపు నిమిత్తం రెకన్ చేయబడతారు.

3) **ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్ట్రేషన్ చేసుకునే/ అప్డేట్ చేసుకునే విధానం :**

ఎ) సభ్యుల్లో ఎవరైతే భౌతిక రూపంలో వాటాలను కల్గివున్నారో లేదా ఎవరైతే తమ యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను కంపెనీ/కెఫిన్‌టెక్ వద్ద రిజిస్టర్ చేసుకోలేదో లేదా అప్డేట్ చేసుకోలేదో వారంతా వారి యొక్క ఇమెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకోవడం/అప్డేట్ చేసుకోవాలి తద్వారా 38వ ఏజిఎం యొక్క నోటీసుతో పాటుగా వార్షిక నివేదికను పొందాలి మరియు విసి/ఓఎవిఎం ద్వారా 38వ ఏజిఎం యొక్క ఇ-ఓటింగ్ విధానం యొక్క లాగిన్ క్రెడెన్షియల్స్‌ను పొందేందుకు కంపెనీ యొక్క secretarial@anjanicement.com వద్ద లేదా కెఫిన్‌టెక్ వారిని einward.ris@kfintech.com వద్ద సంప్రదించి ఫోలియో నెంబర్ వివరాలు మరియు స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ కార్డు, ధ్రువీకరణ, ఏదైనా స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని అనగా (డ్రైవింగ్ లైసెన్స్, ఎన్నికల గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు) తదితరమైనవి సభ్యుడి యొక్క చిరునామా రుజువు కోసం సమర్పించాలి.

బి) సభ్యులు ఎవరైతే వాటాలను డీమెటీరియలైజ్డ్ రూపంలో కల్గివున్నారో వారంతా అనగా ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకోలేదో/అప్డేట్ చేసుకోలేదో వారంతా ఎవరి వద్దనైతే వారి యొక్క డీమ్యాట్ అకౌంట్‌ను నిర్వహిస్తున్నారో వారి వద్ద అనగా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి.

4) **ఇ-ఓటింగ్ ద్వారా ఓటు/ఓట్లు నమోదు చేసే విధానం :**

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా (ఏజిఎం నిర్వహణ ప్రదేశం నుంచి ఇతర ప్రదేశంలో ఓటింగ్ నిర్వహించేందుకు వీలుగా) ఏజిఎం నోటీసులో పొందుపర్చిన తీర్మానానికి అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా ఏజిఎం నిర్వహించబడును. ఇ-ఏజిఎం నిర్వహణ కోసం కంపెనీ వారు అధీకృత ఏజెన్సీ అయినటువంటి కెఫిన్‌టెక్ ఏజెన్సీ వారిని నియమించుకున్నది. కంపెనీలో భౌతిక రూపంలో లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కల్గివున్నవారంతా శుక్రవారం, 9, సెప్టెంబర్, 2022 తేదీన అనగా కటాఫ్ తేదీ రోజున ఎలక్ట్రానిక్ విధానంలో తమ ఓటును నమోదు చేయవచ్చును.

బి) సభ్యులంతా ఆన్‌లైన్ విధానంలో మంగళవారం, 13, సెప్టెంబర్, 2022 ఉదయం గం.9-00 (ఐఎస్‌టి) నుంచి గురువారం, 15,సెప్టెంబర్, 2022 వరకు సాయంత్రం గం.5-00 వరకు (ఐఎస్‌టి) తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. ఏజిఎంకు హాజరయ్యే సభ్యులందరికీ ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ అందుబాటులో ఉంటుంది. ఎవరైతే తమ ఓటు హక్కును రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా వినియోగించుకోలేదో వారంతా ఏజిఎం కొనసాగుతున్న సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. ఏజిఎం కంటే ముందుగా సభ్యుల్లో ఎవరైతే తమ ఓటు హక్కును విసి/ఓఎవిఎం ద్వారా వినియోగించుకున్నారో వారంతా ఏజిఎంలో పాల్గొనవచ్చును కానీ మరోసారి ఓటు నమోదు చేయడానికి అనుమతించబడరు.

సి) డిపాజిటరీల ద్వారా సభ్యుల్లో లబ్ధిదారులైన సభ్యుల యొక్క రిజిస్టర్‌లో తమ పేరును రికార్డు చేయబడి ఉన్నదో(ఎలక్ట్రానిక్ షేర్ హోల్డింగ్ రూపంలో) వారంతా కటాఫ్ తేదీ నాటికి అనగా 9, సెప్టెంబర్,2022 తేదీ నాటికి నమోదై ఉన్నట్టయితే మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

డి) సభ్యుల్లో ఎవరైనా కంపెనీ యొక్క వాటాలను కల్గివుండి సభ్యులుగా ఉన్నట్టయితే వారంతా నోటీసు పొందిన తర్వాత ఎలక్ట్రానిక్ విధానం ద్వారా కటాఫ్ తేఈ నాటికి అనగా 9,సెప్టెంబర్, 2022 నాటికి వాటాలను కలిగి ఉన్నట్టయితే, అలాంటి సభ్యులంతా షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్ యొక్క కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారికి einward.ris@kfintech.com or evoting@kfintech.com వద్ద ఫోలియో నెంబర్/డిపి ఐడి మరియు క్లయింట్ ఐడిని సమర్పించి పొందవచ్చును.

5) **ఏజిఎం నిర్వహణ మరియు డివిడెండ్ కోసం పుస్తక ముగింపు:**

ఎ) పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 91 మరియు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), రెగ్యులేషన్స్, 2015లోని నిబంధన 42 ప్రకారం సభ్యుల యొక్క రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క వాటాల బదిలీ పుస్తకాలు శనివారం, సెప్టెంబర్, 10, 2022 నుంచి శుక్రవారం, సెప్టెంబర్,16, 2022 వరకు (రెండు రోజులు కలుపుకొని) ఏజిఎం నిర్వహణ నిమిత్తం మరియు ఒకవేళ ఏజిఎంలో డివిడెండ్ చెల్లింపు నిర్ధారణ అయినట్టయితే దీని కోసం మూసివేయబడి ఉంటాయి.

బి) ఫైనాన్స్ యాక్ట్, 2020కు అనుగుణంగా వాటాదారుల చేతుల్లో డివిడెండ్ ఆదాయం 1,ఏప్రిల్, 2020 నుంచి చార్జ్ చేయబడుతుంది మరియు సభ్యులకు చెల్లించిన డివిడెండ్ మొత్తం నుంచి కంపెనీ వారు ఆదాయ పన్ను చట్టం, 1961 ప్రకారం నిర్ధారితమైన పన్ను రేట్ల ప్రకారం ("ద ఐటీ యాక్ట్") ప్రధాన ఆధారం నుంచి పన్నును మినహాయింపు (టీడిఎస్) చేయబడుతుంది, భిన్న కేటగిరీల్లో నిర్ధారితమైన రేట్ల ప్రకారం, నిల్/ప్రిఫరెన్షియల్ టిడిఎస్ కోసం నిబంధనలతో పాటు ఐటీ యాక్ట్ మరియు కంపెనీ ద్వారా పంపబడిన ఇమెయిల్ ప్రకారం రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ద్వారా కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://www.anjanicement.com పై పంపబడిన సమాచారం పరిగణనలో తీసుకోవడం జరుగుతుంది. పైన పేర్కొన్న నిబంధనలకు సమ్మతిగా మరియు టిడిఎస్ అవసరాలకు అనుగుణంగా, సభ్యులంతా వారి యొక్క నివాసానికి సంబంధించిన వివరాలను, పాన్, ఐటీ చట్టం ప్రకారం కేటగిరి మరియు ఇతర వివరాలు అప్డేట్ చేయాల్సి ఉంటుంది. దీని కొరకు దిగువ పద్ధతులను అనుసరించాలి.

1) ఒకవేళ వాటాలు డీమ్యాట్ రూపంలో ఉన్నట్టయితే, సభ్యులంతా వారి యొక్క సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ ను సంప్రదించాలి.

2) ఒకవేళ వాటాలు భౌతిక రూపంలో ఉన్నట్టయితే, సభ్యులంతా కెఫిన్‌టెక్ వారికి అవసరమైన వివరాలను ఇ-మెయిల్ ద్వారా పంపించాలి.

సి) సభ్యులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఒకవేళ కంపెనీ వారు ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా ఎలక్ట్రానిక్ బ్యాంక్ మ్యాండెట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి ఉండకపోయి సభ్యులకు డివిడెండ్ చెల్లించకపోయినట్టయితే, అలాంటి సభ్యులందరికీ కంపెనీ వారు డివిడెండ్ వారంట్స్ వారి రిజిస్టర్డు అడ్రస్‌కు అప్పటి పరిస్థితులకు అనుకూలంగా డిస్పాచ్ చేయడం జరుగుతుంది.

6) **డివిడెండ్ పొందేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు పద్ధతులు మరియు పాన్ (PAN), కెవైసి (KYC) వివరాల యొక్క అప్డేట్ మరియు నామినేషన్:**

1) సభ్యులంతా వారి యొక్క పూర్తి బ్యాంక్ వివరాలను అప్డేట్ చేసుకోవాలి/ రిజిస్టర్ చేసుకోవాలి.

ఎ) ఎవరి వద్ద అయితే తమ డీమ్యాట్ ఖాతాలను నిర్వహిస్తున్నారో వారి వద్ద సంబంధిత డిమెటీరియలైజ్డ్ మోడ్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది.

బి) కంపెనీ/కెఫిన్‌టెక్ వారికి einward.ris@kfintech.com or evoting@kfintech.com వద్ద మెయిల్ పంపించాలి, ఒకవేళ వాటాలు భౌతిక రూపంలో ఉన్నట్టయితే, అలాంటి సమయంలో అభ్యర్థన లేఖను స్కాన్ (Scan) చేయాలి, అలాంటి క్రమంలో సభ్యుల యొక్క పేరు, ఫోలియో నెంబర్, బ్యాంక్ వివరాలు (బ్యాంక్ అకౌంట్ నెంబర్, బ్యాంక్ మరియు బ్రాంచ్ పేరు మరియు చిరునామా, ఐఎఫ్ఎస్ఐ కోడ్, ఎంఐసిఆర్ వివరాలను) అందజేయాలి. 2)స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ (PAN) కార్డు మరియు 3) క్యాన్సల్ చేయబడిన చెక్కు లీఫ్‌ను సమర్పించాలి.

2) సెబి సర్కులర్ నెం.SEBI/HO/MIRSD/MIRSD-RTAMB/P/CIP/2021/655, తేది: 3 నవంబర్, 2021 ప్రకారం పాన్ కార్డు తప్పనిసరిగా సమర్పించాలి, ఇ-మెయిల్ అడ్రస్, మొబైల్ నెంబర్,బ్యాంక్ అకౌంట్ వివరాలతో పాటు వాటాదారుల యొక్క నామినేషన్ వివరాలను, ఎవరైతే భౌతిక రూపంలో తమ యొక్క వాటాలను కల్గివున్నారో వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలి, ఈ క్రమంలో పాన్, బ్యాంక్ వివరాలను మరియు నామినేషన్ వివరాలను సమర్పించాలి. సెబి నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క వాటాదారుడు వారి యొక్క పాన్ నెంబర్‌ను ఆధార్ కార్డుతో పాటుగా 31, మార్చి,2022 లోపు అనుసంధానం చేసుకొని ఉండాలి లేదా సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ద్వారా నిర్దేశితమై వారి యొక్క ఫోలియో నెంబర్ ఫ్రీజ్ కాకుండా నిర్దేశిత మార్గదర్శకాలను అనుసరించాలి. కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయినటువంటి కెఫిన్‌టెక్ వారు కంపెనీ యొక్క వాటాదారులందరికీ అనగా 8,ఫిబ్రవరి,2022 నాటికి భౌతిక రూపంలో వాటాలను కల్గివున్న వారందరికీ భౌతిక లెటర్లు పంపడం జరిగింది, ఈ క్రమంలో వారి యొక్క డాక్యుమెంట్లు/వివరాలను సమర్పించాలి. వాటాదారులందరూ గమనించాల్సిన విషయం ఏమిటంటే వారంతా తమ యొక్క పాన్, కెవైసి వివరాలను మరియు నామినేషన్ వివరాలను కంపెనీ యొక్క కెఫిన్‌టెక్ వద్ద ఒకవేళ అప్డేట్ చేసుకోలేకపోయినట్టయితే తక్షణమే అప్డేట్ చేసుకోవాలి.

7) ఎలక్ట్రానిక్ ఓటింగ్‌కు సంబంధించి సందేహాల నివృత్తి/ఫిర్యాదుల కోసం సభ్యులంతా దయచేసి "తరచుగా అడిగిన ప్రశ్నలను" ("ఎఫ్ఎక్యూ") రిఫర్ చేసుకోవాలి మరియు ఇ-ఓటింగ్ యొక్క యూజర్ మాన్యుయేల్ కోసం దయచేసి ఇ-ఓటింగ్ యొక్క వెబ్‌సైట్ కెఫిన్‌టెక్ వారిని http://evoting.kfintech.com వద్ద లేదా evoting@kfintech.com / einward.ris@kfintech.com వద్ద సంరంభించాలి లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 1-800-309-4001పై సంప్రదించాలి లేదా శ్రీ వీర రఘునాథ్, డిప్యూటీ మేనేజర్-కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ రిజిస్ట్రీని (కెఫిన్‌టెక్) కార్పే సెలేనియం టవర్ బి, ప్లాట్ నెంబర్లు 31 &32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500 032, తెలంగాణ, టెలిఫోన్: +91-40-67161606, ఇ-మెయిల్ ఐడి: raghu.veedha@kfintech.com వద్ద సంప్రదించాలి. పైన పేర్కొన్న సమచారం కంపెనీ యొక్క సభ్యులందరి ప్రయోజనార్థం మరియు ఎంసిఎ సర్కులర్/ర్లు మరియు సెబి సర్కులర్/ర్లకు సమ్మతిగా జారీ చేయబడింది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క ఆదేశాల మేరకు
అంజనీ పోర్ట్‌ల్యాండ్ సిమెంట్ లిమిటెడ్ కొరకు
సుభనారాయణ్ ముదులి
కంపెనీ సెక్రెటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 22 ఆగస్టు, 2022

చెప్పులు మోసే గుజరాతీ గులాములను
తెలంగాణ గమనిస్తోంది : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'చెప్పులు మోసే గుజరాతీ గులాములను తెలంగాణ గమనిస్తోంది....' అంటూ రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. మునుగోడులో నిర్వహించిన 'బీజేపీ సమరభేరి' సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం పాల్గొన్న విషయం తెలిసిందే. మునుగోడు పర్యటనలో భాగంగా తొలుత హైదరాబాద్ చేరుకున్న అమిత్‌షా.. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గుడి బయట బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అమిత్ షాకు చెప్పులు అందిస్తున్నట్టుగా ఉన్న ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఆ వీడియోను మంత్రి

కేటీఆర్ ట్విటర్‌లో షేర్ చేస్తూ స్పందించారు. "ఢిల్లీ 'చెప్పులు' మోసే గుజరాతీ గులాములను.. ఢిల్లీ నాయకులకు చుక్కలు చూపిస్తున్న నాయకుణ్ణి తెలంగాణ గమనిస్తోంది. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరిచే ప్రయత్నాన్ని తిప్పికొట్టి ఆత్మ గౌరవాన్ని నిలపడానికి తెలంగాణ సబ్బండ వర్గం సిద్ధంగా ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

న్యాయనిపుణులతో కవిత చర్చలు

ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి తనపై తప్పుడు ఆరోపణలు చేసినందుకుగాను ఢిల్లీ బీజేపీ నేతలపై సీఎం కేసీఆర్ కూతురు, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరువు నష్టం దావా వేయనున్నారు. బీజేపీఎంపీ పర్వేష్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మంజిందర్ సిర్సాపై ఆమె పరువు నష్టం దావా వేయనున్నట్టు సమాచారం. తనపై నిరాధార ఆరోపణలు చేసినందుకు వ్యతిరేకంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వాలని కూడా కోర్టును ఆమె ఆశ్రయించనున్నారు. ఈ అంశంపైఇప్పటికే న్యాయ నిపుణులతో కవిత చర్చలు జరుపుతున్నారు.

గాంధీ ఆస్పత్రి సిబ్బందికి హరీశ్ అభినందనలు

గాంధీ ప్రభుత్వాస్పత్రిలో తొలిసారిగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసి మూడేండ్ల చిన్నారికి ఉన్న వినికిడి లోపాన్ని సరిదిద్దిన గాంధీ వైద్యులను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్ రావు అభినందించారు. ఈ మేరకు సోమవారం ట్వీట్ చేశారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో రూ.15 లక్షల వరకు ఖర్చయ్యే ఈ చికిత్సను సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో ఉచితంగా అందుబాటులోకి తెచ్చినట్టు ఆయన తెలిపారు.

నూతన విద్యావిధానంతో దేశానికి ప్రమాదం

- బీజేపీ విధానాలపై విద్యార్థులు ఉద్యమించాలి
- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుల